నమస్తే తెలంగాణ
# హనుమకొండ
8 | వరంగల్, సోమవారం 12 మే 2025 | HANUMAKONDA

# మెరిసిన ఓరుగల్లు తేజం

## ఎప్‌సెట్‌లో రాష్ట్రస్థాయి 3వ ర్యాంకుతో సత్తాచాటిన చాడ అక్షిత్

కాశీబుగ్గ, మే 11 : ఆదివారం విడుదలైన ఎప్‌సెట్ ఫలితాల్లో వరంగల్ విద్యార్థి సత్తాచాటాడు. గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కాశీబుగ్గ ఓ-సిటీకి చెందిన చాడ అక్షిత్ ఎప్‌సెట్(అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో) రాష్ట్రస్థాయి 3వ ర్యాంకు సాధించి తన ప్రతిభ చూపాడు. అక్షిత్ 1వ తరగతి నుంచి 5 వరకు ప్లాటినం హైస్కూల్‌లో, 6 నుంచి 10 వరకు హంటర్‌రోడ్డులోని తేజస్వి హైస్కూల్‌లో, ఇంటర్మీడియట్ హైదరాబాద్‌లోని శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో చదివాడు. ఇంటర్‌లో వెయ్యి మార్కులకు 992 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అక్షిత్‌ను తల్లిదండ్రులు కిరణ్‌కుమార్, వీరలక్ష్మి, సోదరి, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. అక్షిత్ తండ్రి కిరణ్‌కుమార్ స్టేషన్‌రోడ్డులో మెడికల్ షాపు నిర్వహిస్తున్నాడు. తల్లి గతంలో యాక్సిస్ బ్యాంక్‌లో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేసినట్లు తెలిపారు.


కుటుంబ సభ్యులతో అక్షిత్

### డాక్టర్ కావాలన్నదే నా కల..

ఇటీవల నిర్వహించిన నీట్‌లో మంచి మార్కులు సాధించి ఆల్ ఇండియా మెడికల్ సైన్స్ మెడికల్ కళాశాలలో సీటు సాధిస్తా. నా లక్ష్యం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో సీటు సాధించడమే. చిన్ననాటి నుంచి కష్టపడి చదివాను. డాక్టర్ కావాలన్నది నా కల. తప్పకుండా అది నెరవేరుతుంది. డాక్టర్ అయిన తర్వాత పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తా. తల్లిదండ్రుల సహకారం మరువలేనిది.

### జనగామ విద్యార్థిని సాయి సంయుక్తకు 64వ ర్యాంక్..



జనగామ, మే 11 (నమస్తే తెలంగాణ) : ఎప్‌సెట్(అగ్రికల్చర్-ఫార్మసీ) విభాగంలో జనగామ జిల్లాకేంద్రానికి చెందిన బొగ్గారపు సాయి సంయుక్త రాష్ట్రస్థాయిలో 64వ ర్యాంకు సాధించింది. బాచుపల్లి శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసిన సంయుక్త అత్యుత్తమ ర్యాంకు కైవసం చేసుకున్నది. నీట్‌లో మంచి ర్యాంకు సాధించి బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వారణాసి లేదా ఎయిమ్స్‌లో మెడిసిన్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

## ఎప్‌సెట్‌లో ఎస్సార్ ప్రభంజనం


నాగ సిద్ధార్థ


మొయినుద్దీన్


వినయ్


అంజన సంతోషి

హనుమకొండ చౌరస్తా, మే 11: ఆదివారం విడుదలైన ఎప్‌సెట్ ఫలితాల్లో ఎస్సార్ విద్యాసంస్థలకు చెందిన వీ నాగసిద్ధార్థ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయిలో 32వ ర్యాంకు సాధించి విజయ పతాకాన్ని ఎగురవేశారని చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి తెలిపారు. ఎంపీసీ విభాగంలో మేడ కార్తీక్ 234, జోగు అభిరామ్ 471, బైపీసీ విభాగంలో ఎం వినయ్ 149, ఎండీ అబ్దుల్లా మొయినుద్దీన్ 162వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అలాగే కే అంజనా సంతోషి 178, పీ సాయిదివ్యన్ 183, కే సాయికిరణ్ 200, జీ సాయిహర్షిణి 268, వై స్నేహితరెడ్డి 390, కే ఏంజిల్ 412, వీ ప్రత్యున్నరెడ్డి 475, తోట ప్రణయ్ 496, మహమ్మద్ షాహిద్ రెహాన్ 513, చల్లా అన్సిక 539 ర్యాంకు సాధించారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులకనుగుణంగా విద్యార్థులకు సృజనాత్మకతతో కూడిన విద్యనందిస్తున్నట్లు తెలిపారు. ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు మధుకర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్‌లో మరింత అత్యుత్తమైన ర్యాంకులు సాధించేలా తీర్చిదిద్దుతామన్నారు. ఈ సంవత్సరం తమ విద్యార్థులు జేఈఈ (మెయిన్)లో జాతీయస్థాయిలో సాధించిన ఉత్తమ ర్యాంకులు స్ఫూర్తిదాయకం కావాలని ఆకాంక్షించారు.


ఖమ్మం శ్రీచైతన్య విద్యార్థులతో కళాశాల యాజమాన్య బాధ్యులు

## ఎప్‌సెట్‌లో 'శ్రీచైతన్య'కు బెస్ట్ ర్యాంకులు


కుషాల్


నిషాంత్

ఖమ్మం అర్బన్, మే 11: తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేసినట్లు ఖమ్మం శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య ఆదివారం తెలిపారు. కుషాల్-28, నిషాంత్-61, దుర్గ-222, సాయితేజ-253, శివాని వాగ్దేవి-301, రిషిత-321, జోష్నవ్‌కుమార్-334, సాయివిద్యవర్షిత-423, సాయిప్రణవి-491, హాసిని-575 ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 500లోపు 9 ర్యాంకులు, వెయ్యిలోపు 15, 2వేల లోపు 24, 5వేల లోపు 57, 10వేల లోపు 144 ర్యాంకులు సాధించినట్లు వివరించారు. ఉత్తమ ర్యాంకులతో రాణించిన విద్యార్థులను కళాశాల అకడమిక్ డైరెక్టర్ మల్లెంపాటి సాయిగీతిక, డీజీఎం చేతన్‌మాధుర్, డీన్ వర్మ, కృష్ణ, ఏజీఎంలు చిట్టూరి బ్రహ్మం, ప్రకాశ్, జీ గోపాలకృష్ణ, ప్రిన్సిపాళ్లు తదితరులు అభినందించారు.

శివాని విద్యాసంస్థలు
హనుమకొండ - వరంగల్
17 YEARS OF ACADEMIC EXCELLENCE
shivani38291jrc@gmail.com www.shivaniedu.co.in
EAPCET MAY - 2025
Enormous Efforts..
Phenomenal Results
A. NISSY 1309 RANK
A. HASINI 1352 RANK
M. HARIKA 1852 RANK
2592 2785 3299 3988 4527 4533 5678
6680 6779 8189 8697 8981 9016 9297
9971 10223 10409 11667 11719 11845 12230
12432 12464 13019 13193 13375 13516 13593
13789 13949 14956
Admissions are in Progress
6281938394 7989529231
BALASAMUDRAM | ASHOKA COLONY | BHEEMARAM | SADHANDHA COLONY - II | ERRAATTU GUTTA


హనుమకొండలో కాగడాల ర్యాలీలో పాల్గొన్న ఏనుగుల రాకేశ్‌రెడ్డి, పద్మశ్రీ గడ్డం సమ్మయ్య

## సైన్యానికి అండగా ఉందాం..

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేశ్‌రెడ్డి
- హనుమకొండలో కాగడాల ర్యాలీ

హనుమకొండ చౌరస్తా, మే 11: దేశానికి రక్షణ కవచంలా ఉన్న సైన్యానికి మనోధైర్యం కల్పించి మనమంతా అండగా ఉండాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండలోని వేయిస్తంభాల గుడి నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకు కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్తాన్‌కు భారత్ ఆపరేషన్ సిందూర్‌తో దాడులు నిర్వహించి దీటైన సమాధానం చెప్పిందన్నారు. అమరులైన యుద్ధవీరులకు నివాళులర్పించేందుకు కాగడాల ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఓరుగల్లు ప్రజలు తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందించి దేశానికి స్ఫూర్తిగా నిలవాలన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా రాకేశ్‌రెడ్డి భారత రక్షణ శాఖకు రూ.25వేల చెక్కు అందించారు. ఆపరేషన్ సిందూర్‌తో వంద శాతం విజయం సాధించామని 1970లో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న రిటైర్డ్ ఆర్మీ ప్రభాకర్ తెలిపారు. పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పాలని మళ్లీ యుద్ధం వస్తే పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు మల్లేశ్ గౌడ్ చెప్పారు. ఆర్మీ జవాన్లకు అందరం అండగా ఉండాలని పద్మశ్రీ గడ్డం సమ్మయ్య అన్నారు.

## దేశం కోసం మేము సైతం..

- వాట్సాప్ సందేశంతో సంఘటితమై సైన్యానికి సంఘీభావం
- అకినేపల్లిమల్లారం టు కమలాపురం వరకు 35 కి.మీ. భారీ ర్యాలీ

మంగపేట, మే 11 : పాకిస్తాన్ ఉగ్రవాదులపై వీరోచితంగా పోరాటం చేస్తున్న భారత్ సైన్యానికి సంఘీభావంగా మంగపేట మండలంలో ఆదివారం సుమారు 500మంది భారీ బైక్ ర్యాలీ నిర్వహించి జై జవాన్ నినాదాలతో హోరెత్తించారు. ములుగు జిల్లా సరిహద్దు గ్రామం అకినేపల్లి మల్లారం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రాజుపేట, రమణక్కపేట, వాడగూడెం, పాలాయిగూడెం, బెస్తగూడెం, మల్లూరు, బోరునర్సాపురం, మంగపేట మీదుగా కమలాపురం వరకు(దాదాపు 35 కి.మీలు) సాగింది. కేవలం స్థానిక వాట్సాప్ సందేశంతోనే వీళ్లంతా సంఘటితమై సైన్యానికి సంఘీభావం తెలిపేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా కదలివచ్చి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి నివాళి అర్పిస్తూ, సైనికులకు సంఘీభావంగా నినాదాలు చేస్తూ ముందుకుసాగారు. ర్యాలీలో కులమతాలు, రాజకీయాలకతీతంగా ఆయా గ్రామాల యువకులు, గ్రామ పెద్దలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మంగపేట: రాజుపేటలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు

శ్రీ చైతన్య విద్యాప్రణాళికతో మిస్సైల్స్ లాంటి ప్రశ్నలను అతి సులభంగా ఛేదించి
EAPCET లో టాప్ 50 లోపు, 100 లోపు ర్యాంకులతో
విజయశిఖరాలను అధిరోహించిన - మన ఖమ్మం శ్రీ చైతన్య
EAPCET 2025
STATE RANK 28 V. KUSHAL
STATE RANK 61 Y. NESHANTH
RANK 222 253 301 321
RANK 334 423 491 575
RANK 653 653 855 908 968
1195 1262 1394 1422 1482 1538
1626 1634 1700 1772 2091 2119
2146 2162 2173 2304 2348 2454
2471 2533 2550 2603 2626 2687 2732
2786 2821 2858 2900 3084 3124 3207
3304 3464 3470 3771 3827 3980 3999
VITEEE-2025 ALL INDIA RANKS
41 RANK Y. Neshanth
177 RANK V. Kushal
EAPCET 2025 RANKS ANALYSIS
| RANK Below | 100 | 500 | 1000 | 2000 | 5000 | 10000 |
|---|---|---|---|---|---|---|
| NO OF STUDENTS | 2 | 9 | 15 | 25 | 67 | 143 |
శ్రీ చైతన్య ఖమ్మం
LEADER IN JEE MAIN, ADVANCED, NEET, AIIMS, JIPMER & EAMCET
Ph: 96666 66716, 92469 57755, 92464 36555, 9951977755
NEET LONG-TERM 2026 Classes Start on 14th May 2025


ప్రమాదకరంగా ఉన్న రాతికోట దక్షిణ ప్రవేశ ద్వారం

# కూలుతున్న కోటగోడలు

కాకతీయుల పౌరుషానికి, చైతన్యానికి ప్రతీకలుగా నిలిచిన కోట గోడలు కూలిపోతున్నాయి. శత్రు సైన్యాలు కోటలోకి నేరుగా రాకుండా ఉండేందుకు, వారిని అయోమయానికి గురిచేసేలా నిర్మించిన సింహద్వారాలు కాలగర్భంలో కలిసిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎప్పుడు కూలి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని పర్యాటకులు, స్థానికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. కట్టడాలు కూలి కిందపడుతున్నా కేంద్ర పురావస్తు శాఖ పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. - ఖిలావరంగల్, మే 11

- శిథిలావస్థలో కాకతీయుల సింహ ద్వారాలు
- పొంచి ఉన్న ప్రమాదం.. ఆందోళనలో పర్యాటకులు
- పర్యవేక్షణ లేని కేంద్ర పురావస్తు శాఖ
- చూసీచూడనట్లు వదిలేస్తున్న సిబ్బంది


తూర్పుకోట సింహ ద్వారం

చారిత్రక పర్యాటక ఖిల్లా, ప్రకృతి అందాలకు నెలవు.. సుందర ప్రదేశాలు, ఆలయాలు, శిల్పసంపదకు కొలువు.. కోటలు.. ప్రాకారాలు.. అగడ్తలలోని నీటి అలలు, కీర్తి తోరణాలు, బావులు, కొలనులు ఒకటా రెండా అనేక అద్భుత శిల్ప కళా ఖండాలు. ఒకప్పుడు దేదీప్య మానంగా వెలుగొందిన కాకతీయల కోట కాలగర్భంలో కలిసిపోతున్న తీరు పర్యాటకులను ఆందోళనకు గురిచేస్తున్నది. కోటను వీక్షించేందుకు వచ్చే పర్యాటకులు, పనుల నిమిత్తం రాకపోకలు సాగించే స్థానికులకు కూలిపోయే గోడలతో ప్రమాదం పొంచి ఉంది.

### కోటల నిర్మాణం

కాకతీయ చక్రవర్తులు శత్రుదుర్భేద్యమైన కోటలు నిర్మించారు. ఇందులో పుట్ట కోట, మట్టి కోట, రాతి కోట. 12.5 కిలోమీటర్ల వ్యాసం కలిగిన పుట్టకోట ఆనవాళ్లు గీసుగొండ మండలం వంచనగిరి, వెంకటాపురం, మొగిలిచర్ల, బొల్లికుంట, కొండపర్తి, పైడిపల్లి, ఆటోనగర్ రోడ్డు తదితర వరకు స్పష్టంగా కనిపిస్తాయి. అదే తరహాలో మట్టికోట 2.4 కిలోమీటర్ల వ్యాసం, 7.2 కిలోమీటర్లు గుండ్రంగా ఉంది. ఈ కోటకు తూర్పు, పశ్చిమ ద్వారాలు కేవలం గజ, తురగ, పదాతి దళాలు నడిచేలా ఉండగా పాదచారుల కోసం నిర్మించిన మరో ఆరు ద్వారాలున్నాయి. అలాగే రాతి కోట 4 కిలోమీటర్ల చుట్టూ 1.2 కిలో మీటర్ల వ్యాసం కలిగిన కోట పై 42 బురుజులు కలిగి నాలుగు వైపులా నాలుగు సింహద్వారాలతో శత్రుదుర్భేద్యంగా నిర్మించారు. ప్రస్తుతం రాతి కోట తూర్పు, ఉత్తర, దక్షిణ సింహ ద్వారాలు పూర్తిగా శిథిలావస్థలో ఉన్నాయి. ఈ నెల 10 సాయంత్రం దక్షిణ ద్వారం దర్వాజ పైకప్పు భారీ బండరాయి కూలిపోయింది. దీంతో ఆయా ప్రాంతాల చారిత్రక ప్రాశస్త్యం నేలకొరుగుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర పురావస్తు శాఖకు చెందిన అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో సిబ్బంది చూసీచూడనట్లు వదిలేస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఆయా శాఖల పట్టింపులేనితనం వల్ల రాతి కోట ఇది వరకే ఉత్తర ద్వారం నుంచి దక్షిణ ద్వారం వరకు పలు చోట్ల పూర్తిగా నేలమట్టమైంది. పునర్నిర్మాణం పేరుతో అధికారుల పర్యవేక్షణ తప్ప పనులపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవనే ఆరోపణలున్నాయి. గతేడాది కురిసిన వర్షాలకు తూర్పుకోట ద్వారం వద్ద కోట రాళ్లు కూలి నేలమీద పడ్డాయి. ఈ ఏడాది దక్షిణ ద్వారం వద్ద దర్వాజ పైకప్పు కూలిపోయింది. రాతికోట ప్రతి ద్వారం వద్ద శత్రువులను అయోమయానికి గురి చేసేలా మూడు దర్వాజలను ఏర్పాటు చేశారు. అయితే ఇప్పుడు ఆ దర్వాజలు సైతం కూలుతుండడంతో పర్యాటకులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ద్వారాలు పూర్తిగా పడిపోకముందే కేంద్ర పురావస్తు శాఖ అధికారులు స్పందించి పునర్నిర్మాణ పనులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# నత్తే సిగ్గుపడేలా..

## ఏడేండ్లుగా కొనసాగుతున్న ఉప్పల్ ఆర్వోబీ పనులు


ఉప్పల్‌లో నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి

- వాహనదారులకు తప్పని 'గేటు' తిప్పలు
- కిలోమీటర్ మేర నిలిచిపోతున్న వాహనాలు
- పట్టించుకోని కేంద్రమంత్రి సంజయ్

కమలాపూర్, మే 11 : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణం నత్తనడకన కొనసాగుతున్నది. ఏడేండ్లుగా ప్రతి రోజు పనులు జరుగుతున్నప్పటికీ నిర్మాణం మాత్రం పూర్తికావడం లేదు. వాహనదారులు ఇబ్బందులు పడుతున్నా కేంద్ర మంత్రి బండి సంజయ్ పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ ఉప్పల్ వద్ద రూ.70 కోట్లతో ఆర్వోబీ పనులు ప్రారంభించారు. పరకాల-హుజూరాబాద్ రహదారి నాలుగు లేన్ల హైవే కావడం, వాహనాల సంఖ్య పెరగడంతో రైల్వే గేటు కష్టాలు తప్పించేందుకు ఈ బ్రిడ్జికి శ్రీకారం చుట్టి ట్రాక్‌కు ఇరువైపులా పనులు పూర్తిచేశారు. రైల్వే లైన్‌పై ఏర్పాటు చేయాల్సిన బ్రిడ్జి పనులు నిలిచిపోయాయి. ఏండ్లు గడుస్తున్నా ఇవి పూర్తికాకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉత్తర-దక్షిణ భారతదేశాన్ని కలిపే ప్రధాన మార్గం కావడంతో ఐదు రాష్ట్రాల నుంచి రైళ్లు ప్రయాణిస్తుంటాయి. మూడో లైన్ కూడా కొత్తగా వేయడంతో రైళ్ల సంఖ్య మరింత పెరిగింది. దీంతో గేటు పడితే అరగంటకు పైగా వేచి ఉండడంతో కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోతున్నాయి.

### నాలుగు జిల్లాలకు రాకపోకలు

హుజురాబాద్-పరకాల రహదారి గుండా కరీంనగర్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు జిల్లాల ప్రజలు నిత్యం ప్రయాణిస్తుంటారు. కరీంనగర్, వేములవాడ, కొండగట్టు, బాసర, ధర్మపురి వంటి పుణ్యక్షేత్రాలకు, మేడారం సమ్మక్క సారలమ్మ, టూరిజం ప్రాంతాలైన రామప్ప, లక్నవరానికి వెళ్తుంటారు. ఉప్పల్ రైల్వేగేటు పడిందంటే దాదాపు నాలుగు రైళ్లు పోయేవరకు తీయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ఆర్వోబీ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు విన్నవించినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన బండి సంజయ్ తన నియోజకవర్గంలోని ఈ సమస్యను పరిష్కరించడం లేదని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.